# ఆహ్వానము

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల (పురుషులు),
## క్లస్టర్ యూనివర్సిటీ, కర్నూలు, ఆంధ్రప్రదేశ్

## Govt. College for Men
## Cluster University, Kurnool, A.P.

Estd : 1971

NAAC Re accredited "B" Grade

# INTERNATIONAL SEMINAR

Topic : 21st Century Women Literature in Telugu-A Discourse

# అంతర్జాతీయ సదస్సు

అంశం : 21వ శతాబ్ది మహిళా సాహిత్యం – సమాలోచన

తేది : 8, 9, జనవరి 2026

నిర్వహణ :

తెలుగు అధ్యయన శాఖ & తెలుగు సారస్వత వైభవం (సాహిత్య సంస్థ)

సంయుక్త ఆధ్వర్యంలో




వేదిక : ఆడిటోరియం, ప్రభుత్వ డిగ్రీ కళాశాల (పురుషులు), కర్నూలు

# ప్రారంభ సమావేశం

**గురువారం 8 జనవరి, 2026 ఉ॥ 10.00 గం॥ల నుండి మ॥ 1.00 గం॥ వరకు**

## ముఖ్య అతిథులు



**గౌ॥ శ్రీ టి.జి. భరత్**
పరిశ్రమల శాఖామాత్యులు,
ఆంధ్రప్రదేశ్



**గౌ॥ డా॥ బైరెడ్డి శబరి**
పార్లమెంట్ సభ్యులు,
నంద్యాల



**గౌ॥ శ్రీమతి గౌరు చరిత**
శాసనసభ్యులు,
పాణ్యం



**గౌ॥ డా॥ నారాయణ భరత్ గుప్త**
కమీషనర్, కళాశాల విద్యాశాఖ,
ఆంధ్రప్రదేశ్



**గౌ॥ ప్రొ॥ వెంకట బసవరావు**
ఉపకులపతి, క్లస్టర్, రాయలసీమ
విశ్వవిద్యాలయాలు, కర్నూలు

## సభాధ్యక్షులు



**డా॥ యం. ఇందిరాశాంతి**
ప్రిన్సిపాల్,
ప్రభుత్వ డిగ్రీ కళాశాల (పు), కర్నూలు

## గౌరవ అతిథులు



**డా॥ ప్రసాద్ తోటకూర**
తానా పూర్వాధ్యక్షులు,
అమెరికా



**శ్రీమతి రాధిక మంగిపూడి**
శ్రీ సాంస్కృతిక కళాసారథి
సింగపూర్

## కీలకోపన్యాసం



**ప్రొ॥ కె. ఆశాజ్యోతి**
విశ్రాంతాచార్యులు
బెంగళూరు విశ్వవిద్యాలయం, బెంగళూరు

## ఆత్మీయ అతిథులు



**ఆచార్య డి. సూర్య ధనుంజయ్**
ఉపకులపతి
చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం
కోటి, హైదరాబాద్



**ఆచార్య కాత్యాయిని విద్మహే**
విశ్రాంతాచార్యులు
కాకతీయ విశ్వవిద్యాలయం
వరంగల్లు

## విశిష్ట అతిథులు



**ప్రొ॥ గంపా వెంకటరామయ్య**
ఆచార్యులు
ఢిల్లీ విశ్వవిద్యాలయం
ఢిల్లీ



**ప్రొ॥ కిన్నెర శ్రీదేవి**
ఆచార్యులు,
ద్రావిడ విశ్వవిద్యాలయం,
కుప్పం

# ముగింపు సమావేశం

**శుక్రవారం 9 జనవరి, 2026 మ॥ 3.30 గం॥ల నుండి సా॥ 6.00 గం॥ వరకు**

| సభాధ్యక్షులు | ముఖ్యఅతిథి | గౌరవ అతిథి | సమాపన ప్రసంగం |
|---|---|---|---|
|  |  |  |  |
| **డా॥ యం. ఇందిరాశాంతి**<br>ప్రిన్సిపాల్,<br>ప్రభుత్వ డిగ్రీ కళాశాల (పు), కర్నూలు | **డా॥ జి. శ్రీనివాస్**<br>ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్<br>క్లస్టర్ యూనివర్సిటీ,కర్నూలు | **శ్రీ కురాడి చంద్రశేఖర కల్కూర**<br>గాడిచెర్ల ఫౌండేషన్,<br>సాహితీ సదస్సు అధ్యక్షులు | **శ్రీమతి డా॥ వి. ప్రతిమ**<br>రచయిత్రి, కవయిత్రి<br>నెల్లూరు |

| విశిష్ట అతిథులు | | కళాశాల ఉపాధ్యక్షులు | |
|---|---|---|---|
|  |  |  |  |
| **ప్రొ॥ యం. రామనాథం నాయుడు**<br>కర్ణాటక స్టేట్ ఓపెన్ యూనివర్సిటీ,<br>మైసూరు | **శ్రీమతి జూపాక సుభద్ర**<br>రచయిత్రి, కవయిత్రి<br>హైదరాబాద్ | **శ్రీ జె. హేమంత్**<br>భౌతికశాస్త్ర విభాగాధిపతి | **శ్రీ ఎ. సత్యనారాయణ**<br>రసాయనశాస్త్ర అధ్యాపకులు |

| ఐక్యూఏసి సమన్వయకర్త | సదస్సు సంచాలకులు | | సహ సంచాలకులు |
|---|---|---|---|
|  |  |  |  |
| **డా॥ సయ్యదా ఫక్రున్నీసా బేగం**<br>జంతుశాస్త్ర అధ్యాపకురాలు<br>ప్రభుత్వ డిగ్రీ కళాశాల (పు),<br>కర్నూలు | **డా॥ వి. వింధ్యవాసినీ దేవి**<br>తెలుగుశాఖాధ్యక్షులు<br>ప్రభుత్వ డిగ్రీ కళాశాల (పు),<br>కర్నూలు | **శ్రీ గౌరెడ్డి హరిశ్చంద్రారెడ్డి**<br>అధ్యక్షులు<br>తెలుగు సారస్వత వైభవం<br>కర్నూలు | **శ్రీ దాసరి రాము**<br>తెలుగు అధ్యాపకులు<br>ప్రభుత్వ డిగ్రీ కళాశాల (పు),<br>కర్నూలు |

# నిర్వహణ కమిటి

శ్రీ జె. హేమంత్

శ్రీ ఆర్. ఆదినారాయణ రెడ్డి

శ్రీ ఎ. వెంకటస్వామి

డా॥ టి. మాదన్న

డా॥ డి. నాగన్న

శ్రీ పి. మార్కండేయాచారి

శ్రీ వై. శ్రీనివాసరెడ్డి

డా॥ లెఫ్టినెంట్ ఆర్. కాష్మీ నాయక్

డా॥ యం. ఉమర్

శ్రీ యం. కృష్ణారెడ్డి

డా॥ ఆర్. రోషన్న

డా॥ కె. సిప్పి ఐజాక్

శ్రీ యం. సునీల్ కుమార్ రెడ్డి

డా॥ దివాకర్ దివ్యాంషు

## కార్యక్రమ అధ్యక్షులు

**డా॥ యం. ఇందిరాశాంతి**

ప్రిన్సిపాల్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల (పు), కర్నూలు

## సదస్సు సంచాలకులు

**డా॥ వి. వింధ్యవాసినీ దేవి**

తెలుగుశాఖాధ్యక్షులు

ప్రభుత్వ డిగ్రీ కళాశాల (పు), కర్నూలు

**శ్రీ గొరెడ్డి హరిశ్చంద్రారెడ్డి**

అధ్యక్షులు

తెలుగు సారస్వత వైభవం, కర్నూలు

## సహ సంచాలకులు

**శ్రీ దాసరి రాము**

తెలుగు అధ్యాపకులు,

ప్రభుత్వ డిగ్రీ కళాశాల (పు), కర్నూలు




ఆహ్వానము
ప్రభుత్వ డిగ్రీ కళాశాల (పురుషులు)
క్లస్టర్ యూనివర్సిటీ, కర్నూలు, ఆంధ్రప్రదేశ్


ఆహ్వానము
అంతర్జాతీయ సదస్సు


ఆహ్వానము
ప్రభుత్వ డిగ్రీ కళాశాల (పురుషులు)
క్లస్టర్ యూనివర్సిటీ, కర్నూలు, ఆంధ్రప్రదేశ్
అంతర్జాతీయ సదస్సు




ఆహ్వానము
ప్రభుత్వ డిగ్రీ కళాశాల (పురుషులు)
క్లస్టర్ యూనివర్సిటీ, కర్నూలు, ఆంధ్రప్రదేశ్
అంతర్జాతీయ సదస్సు
అంశం : 21వ శతాబ్ది మహిళా సాహిత్యం - సమాలోచన
తేదీ : 8,9 జనవరి 2026


ఆహ్వానము
ప్రభుత్వ డిగ్రీ కళాశాల (పురుషులు)
క్లస్టర్ యూనివర్సిటీ, కర్నూలు, ఆంధ్రప్రదేశ్
అంతర్జాతీయ సదస్సు
అంశం : 21వ శతాబ్ది మహిళా సాహిత్యం - సమాలోచన
తేదీ : 8,9 జనవరి 2026




ఆహ్వానము
ప్రభుత్వ డిగ్రీ కళాశాల
అంశం : 21వ శతాబ్ది మహిళా


ఆహ్వానము
ప్రభుత్వ డిగ్రీ కళాశాల (పురుషులు)
క్లస్టర్ యూనివర్సిటీ, కర్నూలు, ఆంధ్రప్రదేశ్
అంతర్జాతీయ సదస్సు
- సమాలోచన


ఆహ్వానము
డిగ్రీ కళాశాల (పురుషులు)
క్లస్టర్ యూనివర్సిటీ, కర్నూలు, ఆంధ్రప్రదేశ్
అంతర్జాతీయ సదస్సు
మహిళా సాహిత్యం - సమాలోచన
: 8,9 జనవరి 2026


ఆహ్వానము
ప్రభుత్వ డిగ్రీ కళాశాల (పురుషులు)
క్లస్టర్ యూనివర్సిటీ, కర్నూలు, ఆంధ్రప్రదేశ్
అంతర్జాతీయ సదస్సు
అంశం : 21వ శతాబ్ది మహిళా సాహిత్యం సమాలోచన


డిగ్రీ కళాశాల (పురుషులు)
యూనివర్సిటీ, కర్నూలు, ఆంధ్రప్రదేశ్
అంతర్జాతీయ సదస్సు




ప్రభుత్వ
క్లస్టర్


ప్రభుత్వ డిగ్రీ
క్లస్టర్ యూనివర్సిటీ,
అంతర్జాతీయ


ఆహ్వానము
ప్రభుత్వ డిగ్రీ కళాశాల (పురుషులు)
క్లస్టర్ యూనివర్సిటీ, కర్నూలు, ఆంధ్రప్రదేశ్


ఆహ్వానము
ప్రభుత్వ డిగ్రీ కళాశాల (పురుషులు)
క్లస్టర్ యూనివర్సిటీ, కర్నూలు, ఆంధ్రప్రదేశ్
అంతర్జాతీయ సదస్సు


ఆహ్వానము
ప్రభుత్వ డిగ్రీ కళాశాల (పురుషులు)
GOVERNMENT COLLEGE FOR MEN
CERTIFICATE



ఆహ్వానము
ప్రభుత్వ డిగ్రీ కళాశాల (పురుషులు)
క్లస్టర్ యూనివర్సిటీ, కర్నూలు, ఆంధ్రప్రదేశ్
అంతర్జాతీయ సదస్సు
అంశం : 21వ శతాబ్ది మహిళా సాహిత్యం
తేదీ : 8,9 జనవరి 2026
ప్రభుత్వ డిగ్రీ కళాశాల (పురుషులు), కర్నూలు


ఆహ్వానము


ఆహ్వానము
ప్రభుత్వ డిగ్రీ కళాశాల (పురుషులు)
క్లస్టర్ యూనివర్సిటీ, కర్నూలు, ఆంధ్రప్రదేశ్


ఆహ్వానము
8,9 జనవరి 2026


ఆహ్వానము
(పురుషులు)
ఆంధ్రప్రదేశ్


ఆహ్వానము


ఆహ్వానము
డిగ్రీ కళాశాల


ఆహ్వానము
ప్రభుత్వ డిగ్రీ కళాశాల (పురుషులు)
సమాలోచన


ఆహ్వానము

Press clippings:

ప్రజాశక్తి
ప్రతి అక్షరం ప్రజల పక్షం

# సాహిత్యంలో స్త్రీల పాత్ర అమోఘం

## అంతర్జాతీయ సదస్సులో వక్తలు

**ప్రజాశక్తి- కర్నూలు కలెక్టరేట్**

తెలుగు సాహిత్యంలో స్త్రీల పాత్ర అమోఘమని మాజీ ఎంపి టిజి. వెంకటేష్ పేర్కొన్నారు. గురువారం క్లస్టర్ యూనివర్సిటీ ప్రభుత్వ పురుషుల కళాశాలలో 'తెలుగులో 21వ శతాబ్ది మహిళా సాహిత్యం సమాలోచన' అంతర్జాతీయ సదస్సు జరిగింది. ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.ఇందిరా శాంతి అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథిగా టిజి. వెంకటేష్, క్లస్టర్ యూనివర్సిటీ ఇన్‌చార్జ్ వైస్‌ఛాన్సలర్ ఆచార్య వి.వెంకట్ బసవరావు హాజరయ్యారు. టిజి. వెంకటేష్ మాట్లాడుతూ 21వ శతాబ్దంలో మహిళా సాహిత్యంలో సంభవించిన మార్పులకు మహిళల చైతన్యవంతం కారణమని చెప్పారు. చిన్న విషయాలకు విడాకులు తీసుకునే యువతకు ఓపిక పట్టమని, ఆవేశం అనర్థాలకు దారితీస్తుందన్నారు. శాంతితో లక్ష్యాలు సాధించవచ్చని సలహా ఇచ్చారు. వైస్‌ఛాన్సలర్ డాక్టర్ వి.వెంకట బసవరావు మాట్లాడుతూ స్త్రీలు సమాజ కేంద్ర బిందువు, వారి సేవలు వెలకట్టలేనివన్నారు. తెలుగు సాహిత్యంలో మహిళల కృషి అమోఘమని అన్నారు. యువత సంస్కృతి-సంప్రదాయాలు కాపాడుతూ ఉత్తమ పౌరులుగా మారాలని సూచించారు. అమెరికా డల్లాస్ నుంచి వచ్చిన తానా మాజీ అధ్యక్షుడు డాక్టర్ తోటకూర ప్రసాద్ మహిళల సాహిత్య కృషిని వివరించారు. కాకతీయ విశ్వవిద్యాలయం విశ్రాంత ప్రొఫెసర్ కాత్యాయని విద్మహే 25 సంవత్సరాల్లో 200 నవలలు వచ్చాయన్నారు. సాహిత్యం వ్యక్తి కేంద్రమని చెప్పారు. ఢిల్లీ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ గంప వెంకటరామయ్య స్త్రీ రచనలు అర్థం చేసుకోవాలని సూచించారు. ఈ సదస్సులో గాడిచర్ల , తెలుగు సరస్వత వైభవం అధ్యక్షుడు గౌరెడ్డి హరి చంద్రరెడ్డి, తాళ్లపాక తిమ్మక్క, ఇల్లెంద్ర సరస్వతీదేవి తదితరుల రచనల గురించి చర్చించారు. నిర్వాహకులు డాక్టర్ వి.వింధ్యవాసినిదేవి మహిళా సాహిత్య చర్చ ఆవశ్యకతను తెలిపారు. తెలుగు అధ్యాపకుడు దాసరిరాము అతిథులను పరిచయం చేసి సన్మానించారు. బెంగళూరు, తెలంగాణ, చెన్నైలతో పాటు వివిధ రాష్ట్రాల నుంచి అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



అంతర్జాతీయ సాహిత్య సదస్సులో మాట్లాడుతున్న టిజి.వెంకటేష్

చేపట్టారు. న్యాయవాదులు ఎల్లారెడ్డి, నాగభూషణ్ రెడ్డి, కారప్ప మాట్లాడుతూ గత

Date: 2026-01-09, Edition:Kurnool, Pg.No: 1
Source: https://epaper.prajasakti.com

విశాలాంధ్ర

# సాహిత్యంపై ఆసక్తి పెంచుకోవాలి : టీజీ వెంకటేష్

**విశాలాంధ్ర - కర్నూలు :** విద్యార్థి దశ నుండే విద్యార్థులు సాహిత్యం, కళారంగాలపై అవగాహన ఆసక్తి పెంచుకోవాలని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. గురువారం బి.క్యాంప్ నందు ఉన్న ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల నందు 21వ శతాబ్దం మహిళ సాహిత్యం - సమాలోచన అన్న అంశంపై ఏర్పాటు చేసిన అంతర్జాతీయ సదస్సును ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా టీజీ వెంకటేష్ మాట్లాడుతూ ప్రస్తుత తరాల వారిలో సాహిత్యం పట్ల ఆసక్తి తగ్గుతుందన్నారు. సాహిత్యం, కళలు మన సంస్కృతి సంప్రదాయంలో భాగమని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరూ విద్యార్థి దశ నుండే వీటి పట్ల ఆసక్తిని పెంచుకుంటూ, దురాలవాటుకు లోనుకాకుండా మంచి అలవాట్లను అలవర్చుకోవాలని ఆయన కోరారు. ప్రస్తుత సమాజంలో యువత మరి సున్నిత మనస్కులుగా మారుతున్నారని ఆయన తెలిపారు. ప్రతి చిన్న విషయానికి విడాకులు తీసుకునే సంస్కృతి పెరుగుతుందని ఇది మంచి పద్ధతి కాదన్నారు. కొత్తగా పెళ్లైన వారు ఒకరి మీద ఒకరు ఆధిపత్య ధోరణితో కాకుండా ఒకరినొకరు అర్థం చేసుకునే విధంగా ముందుకు పోతే జీవితం సాఫీగా కొనసాగుతుందని టీజీ తెలిపారు. విద్యార్థులు సామాన్య విద్యతో పాటు, సాంకేతిక విద్యను కూడా నేర్చుకోవాలని ఆయన కోరారు. సాంకేతిక విద్య ద్వారా ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయని టీజీ తెలిపారు. పరిశ్రమల శాఖ మంత్రిగా టీజీ భరత్ జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి ఎంతగానో శ్రమిస్తున్నారని అన్నారు. పరిశ్రమల ఏర్పాటు వల్ల యువతకు మంచి మంచి అవకాశాలు వస్తాయని ఆయన తెలిపారు. ప్రస్తుతం ఉన్న ఈ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ నిర్మాణానికి తమ ఎంతగానో కృషి చేశామని ఆయన తెలిపారు. ఈ స్థలం అన్యాక్రాంతం కాకుండా తాము కాపాడి కాలేజీ నిర్మాణానికి సహకరించినట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ వెంకట బసవరావు, కళాశాల ప్రిన్సిపాల్ ఇందిరా శాంతి చంద్రశేఖర్ కల్కూర, సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



Date: 09/01/2026, Edition: 100(Kurnool District), Page: 2
Source : https://epaper.visalaandhra.com/

విశాలాంధ్ర

# 21వ శతాబ్ది మహిళా యుగం



విశాలాంధ్ర - కర్నూల్ ఎడ్యుకేషన్ : సాహిత్యంలో స్త్రీల నిర్వహిస్తున్న పాత్ర విలువైనదని, స్త్రీలు రచించిన రచనలు సమాజానికి దారి చూపుతాయని అన్నారు. చిన్నచిన్న అనర్థాలతో స్త్రీ, పురుష సంబంధాలు చిన్నాభిన్నమవుతు న్నాయని దీనివల్ల కుటుంబ వ్యవస్థ దెబ్బతిని పాశ్చాత్య కల్చర్ వస్తుందని, ఈ పద్ధతి మారాలంటే స్త్రీ, పురుషులు ఒకరినొకరు గౌరవించుకోవాలని మాజీ మంత్రి, మాజీ రాజ్యసభ సభ్యులు ప్రముఖ పారిశ్రామికవేత్త టీజీ వెంకటేష్ పేర్కొన్నారు. గురువారం క్లస్టర్ యూనివర్సిటీ ప్రభుత్వ పురుషుల కళాశాలలో తెలుగులో 21వ శతాబ్ది మహిళా సాహిత్యం సమాలోచన అనే అంశంపై అంతర్జాతీయ సదస్సు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. ఇందిరా శాంతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిలుగా టీజీ వెంకటేష్ , క్లస్టర్ యూనివర్సిటీ ఇన్చార్జి వైస్ ఛాన్సలర్ ఆచార్య వి. వెంకట బసవరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం మాజీ మంత్రి టీజీ వెంకటేష్ మాట్లాడుతూ 21వ శతాబ్దంలో మహిళా సాహిత్యం లో ఎన్నో మార్పులు వచ్చాయని, కారణం మహిళలు చైతన్యవంతం కావడమే ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఇతర బెంగుళూరు, తెలంగాణ, చెన్నై తదితర రాష్ట్రాల నుండి అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు పెద్ద సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

Date: 10/01/2026, Edition: 100(Kurnool District), Page: 2
Source : https://epaper.visalaandhra.com/

ప్రజాశక్తి
ప్రతి అక్షరం ప్రజల పక్షం



తెలుగు సాహిత్య సదస్సు ముగింపులో మాట్లాడుతున్న నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి

# కళాశాల అభివృద్ధికి కృషి చేస్తా

**- నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి**

**ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్**

కళాశాల అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని నంద్యాల ఎంపి డాక్టర్ బైరెడ్డి శబరి పేర్కొన్నారు. క్లస్టర్ యూనివర్సిటీ, ప్రభుత్వ పురుషుల కళాశాలలో తెలుగు శాఖ ఆధ్వర్యంలో '21వ శతాబ్ది మహిళా సాహిత్యం-సమాలోచన' అంశంపై రెండు రోజుల సదస్సు నిర్వహించారు. ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని కోరారు. కళాశాలలో కంప్యూటర్లు ఫర్నిచర్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. మహిళా రచయిత్రి జూపాక సుభద్ర మాట్లాడుతూ, మహిళా రచయితలు అక్కడక్కడ విమర్శలు ఎదుర్కొంటున్నారన్నారు. అలాంటి ధోరణి సమాజానికి మంచిది కాదని అన్నారు. సమాపన ప్రసంగం రచయిత్రి వి.ప్రతిమ చేశారు. సదస్సు సంచాలిక డాక్టర్ వింధ్యవాసినీ దేవి, తెలుగు సాహిత్య చరిత్రలో మహిళా సాహిత్య చరిత్ర రాయాల్సిన అవసరం ఉందన్నారు. దాదాపు 200 మంది పత్రాలు సమర్పించారని తెలిపారు. రెండు రోజుల సదస్సుకు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.ఇందిరా శాంతి అధ్యక్షత వహించారు. సదస్సులో గాడిచర్ల ఫౌండేషన్ అధ్యక్షులు చంద్రశేఖర కల్కూర, వైస్ ప్రిన్సిపల్స్ డాక్టర్ హేమంత్, డాక్టర్ సత్యనారాయణ, తెలుగు సారస్వత వైభవం కర్నూలు అధ్యక్షులు గౌరెడ్డి హరిచంద్రరెడ్డి, అధ్యాపకులు డాక్టర్ రాము, సోమశేఖర్ పాల్గొన్నారు.

Date: 2026-01-10, Edition:Kurnool, Pg.No: 1
Source: https://epaper.prajasakti.com

ఆంధ్రప్రభ

# భారతదేశంలో పుట్టినందుకు గర్వపడాలి

**నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి**




కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపి బైరెడ్డి శబరి

**కర్నూలు విద్య, జనవరి 9, (ఆంధ్రప్రభ):** భారతదేశంలో పుట్టినందుకు ప్రతి ఒక్కరూ గర్వపడాలని, ఈ దేశంలో ఉన్నంత స్వేచ్ఛ ఎక్కడా లేదని నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి పేర్కొన్నారు. క్లస్టర్ యూనివర్సిటీ, ప్రభుత్వ పురుషుల కళాశాలలో తెలుగు శాఖ ఆధ్వర్యంలో 21వ శతాబ్ది మహిళా సాహిత్యం సమాలోచన అన్న అంశంపై రెండు రోజుల సదస్సు నిర్వహించారు. ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా డా.బైరెడ్డి శబరి హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ, ఆనాడు మనదేశం, దేశ ప్రజలు ఎన్నో కష్టనష్టాలు ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. మహిళలు దేనికి తక్కువ కాదని 33శాతం రిజర్వేషన్లు ఉండటం వల్ల ప్రతి రంగంలో రాణించవచ్చునని తెలియజేశారు. విద్యార్థినీ విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే అధ్యాపకులు చెప్పినట్లు క్రమశిక్షణతో ఉండాలన్నారు. మహిళా రచయిత్రి జూపాక సుభద్ర మాట్లాడుతూ మహిళా రచయితలు ఇంకా అక్కడక్కడ విమర్శ ప్రతి విమర్శలు ఎదుర్కొంటున్నారని అలాంటి ధోరణి సమాజానికి మంచిది కాదని అన్నారు. సమాపన ప్రసంగం చేస్తూ రచయిత్రి వి. ప్రతిమ మాట్లాడుతూ పురుషాధిపత్య స్వేచ్ఛ ఉండదని, ప్రత్యక్ష రాజకీయాల్లో ఇప్పటికీ చాలాచోట్ల మహిళలకు స్వేచ్ఛ ఉండదని పేరుకే మహిళలు ఉంటారు కానీ అధికారం పురుషుల చేతుల్లో ఉంటుందని, దానివల్ల మహిళలకు ఎలాంటి రాజకీయ లబ్ది ఉండదన్నారు. సభాధ్యక్షులు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఇందిరా శాంతి మాట్లాడుతూ మహిళలు చైతన్యవంతులు అయినప్పుడే సమాజం బాగుపడుతుందన్నారు. సదస్సు సంచాలకులు డాక్టర్ వింధ్యవాసినీ దేవి మాట్లాడుతూ తెలుగు సాహిత్య చరిత్రలో మహిళ సాహిత్య చరిత్ర లిఖించాలసిన అవసరం ఉందని తెలియజేశారు. దాదాపు 200మంది పత్ర సమర్పణ చేశారని తెలియజేశారు. ఈ సమావేశంలో గాడిచర్ల ఫౌండేషన్ అధ్యక్షులు చంద్రశేఖర కల్కూర, వైస్ ప్రిన్సిపల్స్ డాక్టర్ హేమంత్, డాక్టర్ సత్యనారాయణ, తెలుగు సరస్వత వైభవం కర్నూలు అధ్యక్షులుగౌ రెడ్డి హరిచంద్ర రెడ్డి, అధ్యాపకులు డాక్టర్ రాము, సోమశేఖర్ తదితరులు ప్రసంగించారు. అతిథులను తెలుగు శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



ABN ఆంధ్రజ్యోతి

# భారత్‌లో పుట్టినందుకు గర్వపడాలి: ఎంపీ శబరి




మాట్లాడుతున్న ఎంపీ శబరి

కర్నూలు అర్బన్, జనవరి 9(ఆంధ్రజ్యోతి): భారత దేశంలో పుట్టి నందుకు గర్వపడాలని, ఈ దేశంలో ఉన్న స్వేచ్ఛ ఎక్కడా లేదని ఎంపీ బైరెడ్డి శబరి అన్నారు. శుక్రవారం ప్రభుత్వ బాలుర డిగ్రీ కళాశాలలో తెలుగు శాఖ ఆధ్వర్యంలలో 21వ శతాబ్ది మహిళా సాహిత్యం- సమాలో చన అన్న అంశంపై రెండు రోజుల సదస్సుకు ఎంపీ ముఖ్య అతిథిగా హా రయ్యారు. ఎంపీ మాట్లాడుతూ ఆనాడు మన దేశం, దేశ ప్రజలు ఎన్నో కష్టనష్టాలు ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. మహిళలు దేనికి తక్కువ కాదని 33 శాతం రిజర్వేషన్లు ఉండటం వల్ల ప్రతి రంగాలలో రాణించవచ్చు అన్నారు. మహిళా రచయిత్రి జూపాక సుభద్ర మాట్లా డుతు మహిళా రచయితలు ఇంకా అక్కడక్కడ విమర్శ.. ప్రతి విమర్శలు ఎదుర్కొంటున్నారని, ఆలాంటి ధోరణి సమాజానికి మంచిది కాదన్నారు. రచయిత్రి వి. ప్రతిమా మాట్లాడుతూ పురుషాధిపత్య స్వేచ్ఛ ఉండదని, ప్రత్యక్ష రాజకీయాల్లో ఇప్పటికి చాలా చోట్ల మహిళాలకు స్వే చ్ఛ ఉండ దని తెలిపారు. ప్రిన్సిపాల్ ఇందిరాశాంతి మాట్లాడుతూ మహిళలు చైతన్య వంతులైనప్పడు సమాజం బాగుపడుతుందన్నారు. దాదాపు 200 మంది పత్ర సమర్పణ చేశారని తెలిపారు. ఈ సమావేశంలో నిర్వాహకు రాలు వింద్యా వాసిని దేవీ, గాడిచర్ల పౌండేషన్ అధ్యక్షులు చంద్ర శేఖర్ కల్యూర, వైస్ ప్రిన్సిపాల్ డా. హేమంత్, ఆధ్యాపకులలు సత్యనారాయణ, గౌరెడ్డి హరిచంద్రరెడ్డి, సోమశేఖర్ పాల్గొన్నారు.

Hans India




HANS NEWS SERVICE
KURNOOL

NANDYAL MP Byreddy Shabari stated that everyone should be proud to be born in India, and that the freedom enjoyed in this country is unparalleled anywhere else. A two-day conference on the topic of "21st Century Literature - A Deliberation" was held at Cluster University and the Government Women's College, organized by the Telugu Department.

Dr Byreddy Shabari was the chief guest at the concluding session.

Addressing the students on this occasion, she recalled that our country and its people faced many hardships in the past.

Women writer Jupaka Subhadra said that women writers are still facing criticism and counter-criticism, and that such a trend is not good for society.

She informed that approximately 20 papers were presented. Gadicherla Foundation President Chandrasekhar Kalkura, Vice Principals Dr Hemanth, Dr Telugu Saraswata Vaibhavam Kurnool President Harichandra Reddy, and lecturers Dr Satyanarayana Ramu and Somasekhar spoke at the meeting. The programme included teachers and students.

# భారతదేశంలో పుట్టినందుకు గర్వపడాలి




**- నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి**

నంద్యాల, *జనవరి 9 (హంస వాయిస్):

భారతదేశంలో పుట్టినందుకు ప్రతి ఒక్కరూ గర్వపడాలని, ఈ దేశంలో ఉన్నంత స్వేచ్ఛ ఎక్కడా లేదని నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి పేర్కొన్నారు. క్లస్టర్ యూనివర్సిటీ, ప్రభుత్వ పురుషుల కళాశాలలో తెలుగు శాఖ ఆధ్వర్యంలో 21వ శతాబ్ది మహిళా సాహిత్యం _ సమాలోచన అన్న అంశంపై రెండు రోజుల సదస్సు నిర్వహించారు. ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా డా. బైరెడ్డి శబరి హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ ఆనాడు మన దేశం, దేశ ప్రజలు ఎన్నో కష్టనష్టాలు ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. మహిళలు దేనికి తక్కువ కాదని 33 శాతం రిజర్వేషన్లు ఉండటం వల్ల ప్రతి రంగంలో రాణించవచ్చునని తెలియజేశారు. విద్యార్థినీ విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే అధ్యాపకులు చెప్పినట్లు క్రమశిక్షణతో ఉండాలన్నారు. మహిళా రచయిత్రి జూపాక సుభద్ర మాట్లాడుతూ మహిళా రచయితలు ఇంకా అక్కడక్కడ విమర్శ ప్రతి విమర్శలు ఎదుర్కొంటున్నారని అలాంటి ధోరణి సమాజానికి మంచిది కాదని అన్నారు. సమాపన ప్రసంగం చేస్తూ రచయిత్రి వి. ప్రతిమ మాట్లాడుతూ పురుషాధిపత్య స్వేచ్ఛ ఉండదని, ప్రత్యక్ష రాజకీయాల్లో ఇప్పటికీ చాలాచోట్ల మహిళలకు స్వేచ్ఛ ఉండదని పేరుకే మహిళలు ఉంటారు కానీ అధికారం పురుషుల చేతుల్లో ఉంటుందని, దానివల్ల మహిళలకు ఎలాంటి రాజకీయ లబ్ధి ఉండదన్నారు. సభాధ్యక్షులు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఇందిరా శాంతి మాట్లాడుతూ మహిళలు చైతన్యవంతులు అయినప్పుడే సమాజం బాగుపడుతుందన్నారు. సదస్సు సంచాలకులు డాక్టర్ వింధ్యవాసినీ దేవి మాట్లాడుతూ తెలుగు సాహిత్య చరిత్రలో మహిళ సాహిత్య చరిత్ర లిఖించాలసిన అవసరం ఉందని తెలియజేశారు. దాదాపు 200 మంది పత్ర సమర్పణ చేశారని తెలియజేశారు. ఈ సమావేశంలో గాడిచర్ల ఫౌండేషన్ అధ్యక్షులు చంద్రశేఖర కల్కూర, వైస్ ప్రిన్సిపల్స్ డాక్టర్ హేమంత్, డాక్టర్ సత్యనారాయణ, తెలుగు సరస్వత వైభవం కర్నూలు అధ్యక్షులు గౌ రెడ్డి హరిచంద్ర రెడ్డి, అధ్యాపకులు డాక్టర్ రాము, సోమశేఖర్ తదితరులు ప్రసంగించారు. అతిథులను తెలుగు శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

ఆంధ్రప్రభ

# విద్యార్థి దశలోనే సాహిత్యంపై ఆసక్తి పెంచుకోవాలి

■ మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్

**కర్నూలు రూరల్ బ్యూరో, జనవరి 8, (ఆంధ్రప్రభ):** విద్యార్థి దశ నుండే విద్యార్థులు సాహిత్యం, కళారంగాలపై అవగాహన ఆసక్తి పెంచుకోవాలని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. స్థానిక బి క్యాంప్ నందు ఉన్న ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల నందు 21వ శతాబ్దం మహిళ సాహిత్యం- సమాలోచన అన్న అంశంపై ఏర్పాటు చేసిన అంతర్జాతీయ సదస్సును ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా టీజీ వెంకటేష్ మాట్లాడుతూ ప్రస్తుత తరాల వారిలో సాహిత్యం పట్ల ఆసక్తి తగ్గుతుందన్నారు. సాహిత్యం, కళలు మన సంస్కృతి సంప్రదాయంలో భాగమని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరూ విద్యార్థి దశ నుండే వీటి పట్ల ఆసక్తిని పెంచుకుంటూ, దురాలవాటుకు లోను కాకుండా మంచి అలవాట్లను అలవర్చుకోవాలని ఆయన కోరారు. ప్రస్తుత సమాజంలో యువత మరి సున్నిత మనస్కులుగా మారుతున్నారని ఆయన తెలిపారు. ప్రతి చిన్న విషయానికి కూడా విడాకులు తీసుకునే సంస్కృతి పెరుగుతుందని ఇది మంచి పద్ధతి కాదన్నారు. కొత్తగా పెళ్లైన వారు ఒకరి మీద ఒకరు ఆధిపత్య ధోరణితో కాకుండా ఒకరినొకరు అర్థం చేసుకునే విధంగా ముందుకు పోతే జీవితం సాఫీగా కొనసాగుతుందని టీజీ తెలిపారు. అలాగే విద్యార్థులు సామాన్య విద్యతో పాటు, సాంకేతిక విద్యను కూడా నేర్చుకోవాలని ఆయన కోరారు. సాంకేతిక విద్య ద్వారా ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయని టీజీ తెలిపారు. పరిశ్రమల శాఖ మంత్రిగా టీజీ భరత్ జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి ఎంతగానో శ్రమిస్తున్నారని అన్నారు. పరిశ్రమల ఏర్పాటు వల్ల యువతకు మంచి మంచి అవకాశాలు వస్తాయని ఆయన తెలిపారు. ప్రస్తుతం ఉన్నటువంటి ఈ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ నిర్మాణానికి తమ ఎంతగానో కృషి చేశామని ఆయన తెలిపారు. ఈ స్థలం అన్యాక్రాంతం కాకుండా తాము కాపాడి కాలేజీ నిర్మాణానికి సహకరించినట్టు ఆయన తెలిపారు. కాలేజీలో విద్యార్థులు సిబ్బంది త్రాగునీటి అవసరాలకి మినరల్ వాటర్ ప్లాంటను ఏర్పాటు చేస్తామని టీజీ వెంకటేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ వెంకట బసవరావు, కళాశాల ప్రిన్సిపాల్ ఇందిరా శాంతి చంద్రశేఖర్ కల్కూర, సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్

ABN ఆంధ్రజ్యోతి

# సాహిత్యంపై ఆసక్తి పెంచుకోవాలి

**కర్నూలు కల్చరల్, జనవరి 8 (ఆంధ్రజ్యోతి):** విద్యార్థులు సాహిత్యం, కళారంగాలపై ఆసక్తి పెంచుకోవాలని రాజ్యసభ మాజీ సభ్యుడు టీజీ వెంకటేశ్ సూచించారు. గురువారం బి.క్యాంపు ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో '21వ శతాబ్దం మహిళా సాహిత్యం - సమాలోచన' అనే అంశంపై అంతర్జాతీయ సదస్సు ఏర్పాటు చేశారు. క్లస్టర్ యూనివర్శిటీ ఇన్‌ఛార్జి వీసీ, వి. వెంకట బసవరావుతో కలిసి సదస్సును ప్రారంభించారు. సాహిత్యంలో స్త్రీల పాత్ర, రచనలు సమాజానికి దారి చూపుతున్నాయన్నారు. పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ జిల్లాలో పారిశ్రామికాభివృద్ధికి శ్రమిస్తున్నారని, పరిశ్రమల ఏర్పాటుతో యువతకు మంచి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఇందిరా శాంతి అమెరికాలోని డల్లాస్ నుంచి వచ్చిన తానా పూర్వ అధ్యక్షుడు డాక్టర్ తోటకూర ప్రసాద్ ఢిల్లీ యూనివర్శిటీ ఆచార్యుడు గంప వెంకటరామయ్య ద్రవిడ యూనివర్శిటీ ఆచార్యులు కిన్నెర శ్రీదేవి మాట్లాడారు. కేసీ కల్కూర, హరిశ్చంద్రారెడ్డి, ఆశాజ్యోతి, డాక్టర్ విద్యావాసినీ దేవి, అధ్యాపకుడు దాసరి రాము పాల్గొన్నారు.

09/01/2026 | Kurnool | Page : 8
Source : https://epaper.andhrajyothy.com

ఈనాడు
epaper.eenadu.net

# రచనలు సమాజానికి మార్గదర్శకాలు

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : మహిళల రచనలు సమాజానికి మార్గదర్శకాల్లాంటివని మాజీ ఎంపీ టీజీ వెంకటేష్ పేర్కొన్నారు. నగరంలోని ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో గురువారం '21వ శతాబ్ది మహిళా సాహిత్యం సమాలోచన' అన్న అంశంపై సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీజీ వెంకటేష్‌తో పాటు క్లస్టర్ వర్సిటీ ఇన్‌ఛార్జి వీసీ వెంకటబసవరావు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రిన్సిపల్ ఇందిరాశాంతి, తానా పూర్వ అధ్యక్షుడు తోటకూర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

Date : 09/01/2026 EditionName : ANDHRA PRADESH( KURNOOL ) PageNo : 05

సాక్షి

# సాహిత్యంలో స్త్రీల పాత్ర ఎనలేనిది

కర్నూలు సిటీ: సాహిత్యంలో స్త్రీల పాత్ర ఎనలేనిదని క్లస్టర్ యూనివర్సిటీ ఇన్‌చార్జ్ వీసీ ఆచార్య వెంకట బసవరావు, రాజ్యసభ మాజీ సభ్యుడు టీ.జి వెంకటేష్‌లు అన్నారు. గురువారం క్లస్టర్ యూనివర్సిటీ పరిధిలోని ప్రభుత్వ పురుషుల డిగ్రీ కాలేజీలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.ఇందిరా శాంతి అధ్యక్షతన తెలుగులో 21వ శతాబ్ధి మహిళా సాహిత్యం – సమాలోచన అనే అంశంపై అంతర్జాతీయ సదస్సు నిర్వహించారు. అతిథులు మాట్లాడుతూ.. 21వ శతాబ్దంలో మహిళా సాహిత్యంలో ఎన్నో మార్పులు వచ్చాయని, మహిళలు చైతన్యం కావడమే ఇందుకు కారణమన్నారు. యువత మంచి అలవాట్లను నేర్చుకోవాలని, మొబైల్ ఫోన్ వాడకం, తగ్గించుకోవాలన్నారు. అమెరికా డల్లాస్ నుంచి గౌరవ అతిథిగా వచ్చిన తానా పూర్వ అధ్యక్షుడు డాక్టర్ తోటకూర ప్రసాద్, రిటైర్డ్ ఆచార్యులు కాత్యాయని విద్మహే, గంప వెంకటరామయ్య, ఆశాజ్యోతి, ఆచార్యులు కిన్నెర శ్రీదేవి, గాడిచర్ల ఫౌండేషన్ అధ్యక్షుడు చంద్రశేఖర్ కల్కూర, సభాధ్యక్షులు డాక్టర్ ఎం.ఇందిరాశాంతి ప్రసంగించారు. నిర్వాహకులు వి.వింధ్యవాసినీ దేవి, దాసరి రాము తదితరులు పాల్గొన్నారు.

తెలుగుప్రభ
మన భాష.. మన పత్రిక

# పాశ్చాత్య పోకడలతో కుటుంబ వ్యవస్థ చిన్నాభిన్నం

## 21వ శతాబ్దం మహిళా మణులదే

## మాజీ మంత్రి టీజీ వెంకటేష్

కర్నూలు ప్రతినిధి, జనవరి 8 (తెలుగుప్రభ): పాశ్చాత్య పోకడలు, చిన్న చిన్న మనస్పర్థలతో కుటుంబ వ్యవస్థ నిర్వీర్యం అవుతుందని మాజీ రాజ్య సభ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. గురువారం క్లస్టర్ యూనివర్సిటీ ప్రభుత్వ పురుషుల కళాశాలలో తెలుగులో 21వ శతాబ్ది మహిళా సాహిత్యం సమాలోచన అనే అంశంపై ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. ఇందిరా శాంతి అధ్యక్షతన అంతర్జాతీయ సదస్సు ను ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో నిర్వహించారు.ఈ సదస్సుకు ముఖ్య అతిథిలుగా మాజీ ఎంపీ టీజీ వెంకటేష్, క్లస్టర్ యూనివర్సిటీ ఇన్‌చార్జి వైస్ ఛాన్సలర్ ఆచార్య వి. వెంకట బసవరావు హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం టీజీ వెంకటేష్ మాట్లాడుతూ సాహిత్యంలో మహిళలు నిర్వహిస్తున్న పాత్ర విలువైనదని, వారు రచించిన రచనలు సమాజానికి దారి చూపుతాయని అన్నారు. పాశ్చాత్య పోకడలతోపాటు చిన్న, చిన్న అనర్థాలతో స్త్రీ, పురుష సంబంధాలు చిన్నాభిన్నమవుతూ, కుటుంబ వ్యవస్థ దెబ్బతింటుందన్నారు. ఈ పద్ధతి మారాలంటే స్త్రీ, పురుషులు ఒకరినొకరు గౌరవించుకోవాలని సూచించారు.



21వ శతాబ్దంలో మహిళా సాహిత్యంలో ఎన్నో మార్పులు వచ్చాయని దీనికి కారణం మహిళలు చైతన్యవంతం కావడమేన్నారు. నేటి రోజుల్లో స్త్రీ, పురుషులు చిన్న, చిన్న విషయాలకే విడాకులతో తమ అన్యోన్య దంపత్యాన్ని దూరం చేసుకుంటున్నారని, కొంత ఓపిక పడితే అవే అన్ని సర్దుకుంటాయని సూచించారు. మొబైల్ ఫోన్ వాడకం తగ్గించుకోవాలని సూచించారు. విద్యార్థినీ, విద్యార్థులు ఉపాధినిచ్చే కోర్సుల వైపు దృష్టి సారించాల న్నారు. ఇన్చార్జి వీసీ డాక్టర్ వి. వెంకట బసవరావు మాట్లాడుతూ సమాజానికి స్త్రీ కేంద్ర బిందువువని ఆమె చేసిన సేవలు వెలకట్టలేనివని అన్నారు. మహిళలు తెలుగు సాహిత్యానికి చేసిన కృషి అమోఘమన్నారు. నేటి యువతీ యువకులు సంస్కృతి సంప్రదాయాలను కాపాడుతూ ఉత్తమ పౌరులుగా సమాజంలో కీర్తింపబడాలని సూచించారు. కార్యక్రమంలో తానా పూర్వ అధ్యక్షులు డాక్టర్ తోటకూర ప్రసాద్, ఢిల్లీ విశ్వవిద్యాలయం ఆచార్యులు గంప వెంకటరామయ్య, ద్రావిడ విశ్వవిద్యాలయం ఆచార్యులు కిన్నర శ్రీదేవి, గాడిచర్ల ఫౌండేషన్ అధ్యక్షులు చంద్రశేఖర కల్కూర, డాక్టర్ వి. వింధ్య వాసినీ దేవి, తెలుగు అధ్యాపకులు దాసరి రాము, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

09/01/2026 | Kurnool Main | Page : 6
Source : https://epaper.teluguprabha.net/

శుక్రవారం, జనవరి 9, 2026

వార్త

# విద్యార్థి దశలోనే సాహిత్యం పై ఆసక్తి పెంచుకోవాలి

**: మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్**

**కర్నూలు సిటీ, జనవరి 8, ప్రభాతవార్త :** విద్యార్థి దశ నుండే విద్యార్థులు సాహిత్యం, కళారంగాలపై అవగాహన ఆసక్తి పెంచుకోవాలని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. స్థానిక బి క్యాంప్ నందు ఉన్న ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల నందు 21వ శతాబ్దం మహిళ సాహిత్యం సమాలోచన అన్న అంశంపై ఏర్పాటు చేసిన అంతర్జాతీయ సదస్సును ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. టీజీ వెంకటేష్ మాట్లాడుతూ ప్రస్తుత తరాల వారిలో సాహిత్యం పట్ల ఆసక్తి తగ్గుతుందన్నారు. సాహిత్యం, కళలు మన సంస్కృతి సంప్రదాయంలో భాగమని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరూ విద్యార్థి దశ నుండే వీటి పట్ల ఆసక్తిని పెంచుకుంటూ,




దురాలవాటుకు లోను కాకుండా మంచి అలవాట్లను అలవర్చుకోవాలని ఆయన కోరారు. ప్రస్తుత సమాజంలో యువత మరి సున్నిత మనస్కులుగా మారుతున్నారని ఆయన తెలిపారు. ప్రతి చిన్న విషయానికి కూడా విడాకులు తీసుకునే సంస్కృతి పెరుగుతుందని ఇది మంచి పద్ధతి కాదన్నారు. కొత్తగా పెళ్లైన వారు ఒకరి మీద ఒకరు ఆధిపత్య ధోరణితో కాకుండా ఒకరినొకరు అర్థం చేసుకునే విధంగా ముందుకు పోతే జీవితం సాఫీగా కొనసాగుతుందని టీజీ తెలిపారు. అలాగే విద్యార్థులు సామాన్య విద్యతో పాటు, సాంకేతిక విద్యను కూడా నేర్చుకోవాలని ఆయన కోరారు. సాంకేతిక విద్య ద్వారా ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయని టీజీ తెలిపారు. పరిశ్రమల శాఖ మంత్రిగా టీజీ భరత్ జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి ఎంతగానో శ్రమిస్తున్నారని అన్నారు. పరిశ్రమల ఏర్పాటు వల్ల యువతకు మంచి మంచి అవకాశాలు వస్తాయని ఆయన తెలిపారు. ప్రస్తుతం ఉన్నటువంటి ఈ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ నిర్మాణానికి తమ ఎంతగానో కృషి చేశామని ఆయన తెలిపారు. ఈ స్థలం అన్యాక్రాంతం కాకుండా తాము కాపాడి కాలేజీ నిర్మాణానికి సహకరించినట్టు ఆయన తెలిపారు. కాలేజీలో విద్యార్థులు సిబ్బంది త్రాగునీటి అవసరాలకి మినరల్ వాటర్ ప్లాంటును ఏర్పాటు చేస్తామని టీజీ వెంకటేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ వెంకట బసవరావు, కళాశాల ప్రిన్సిపాల్ ఇందిరా శాంతి చంద్రశేఖర్ కల్కూర, సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

తెలుగుప్రభ
మన భాష, మన పత్రిక

# క్రమశిక్షణతో ఉన్నత లక్ష్యాలను సాధించండి



## నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి

కర్నూలు ప్రతినిధి, జనవరి 9 (తెలుగుప్రభ): విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నత లక్ష్యాలను సాధించాలని నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి పిలుపునిచ్చారు. క్లస్టర్ యూనివర్సిటీ పరిధిలోని ప్రభుత్వ పురుషుల కళాశాలలో తెలుగు శాఖ ఆధ్వర్యంలో 21వ శతాబ్ది మహిళా సాహిత్యం, సమాలోచన అన్న అంశంపై రెండు రోజుల సదస్సు ముగింపు వేడుకలకు ముఖ్య అతిథిగా ఎంపీ డా. బైరెడ్డి శబరి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతదేశంలో పుట్టినందుకు ప్రతి ఒక్కరూ గర్వపడాలని అన్నారు. మహిళలు దేనికి తక్కువ కాదని 33 శాతం రిజర్వేషన్లు ఉండటం వల్ల ప్రతి రంగంలో రాణించవచ్చునని తెలియజేశారు. విద్యార్థినీ, విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే అధ్యాపకులు చెప్పినట్లు క్రమశిక్షణతో ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలన్నారు. మహిళా రచయిత్రి జూపాక సుభద్ర మాట్లాడుతూ మహిళా రచయితలు సమాజంలో అక్కడక్కడ విమర్శ, ప్రతి విమర్శలు ఎదుర్కొంటున్నారని అలాంటి ధోరణి సమాజా నికి మంచిది కాదని అన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఇందిరా శాంతి మాట్లాడుతూ మహిళలు చైతన్యవంతులు అయినప్పుడే సమాజం బాగుపడుతుందన్నారు. సదస్సు సంచాలకులు డాక్టర్ వింధ్యవాసినీ దేవి మాట్లాడుతూ తెలుగు సాహిత్య చరిత్రలో మహిళ సాహిత్య చరిత్ర లిఖించాలసిన అవసరం ఎంతైనా ఉందని స్పష్టం చేశారు. దాదాపు 200 మంది పత్ర సమర్పణ చేశారని తెలిపారు. సమావేశంలో గాడిచర్ల ఫౌండేషన్ అధ్యక్షులు చంద్రశేఖర కల్కూర, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ హేమంత్, డాక్టర్ సత్యనారాయణ, తెలుగు సరస్వత వైభవం కర్నూలు అధ్యక్షులు హరిచంద్రారెడ్డి, అధ్యాపకులు డాక్టర్ రాము, సోమశేఖర్ తదితరులు ప్రసంగించారు. అనంతరం అతిథులను తెలుగు శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.